# చౌప్పన్ లో ట్రాక్టర్ బోల్తా

## ఒకరు మృతి, బాలుడు తీవ్ర గాయాలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. వాంకి డి మండలంలోని చౌప్ప న్ గూడా సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడడంతో ఒకరు మృతి చెందగా, మరో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. మారుతి కుమారుడు కొమురం వెంకటేష్ ఘటన స్థలంలోనే మృతి చెందాడు. తెలంగా రావు కుమారుడైన పుల్లారా భీంరావు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డాడు. ఇద్దరి కాళ్లకు గాయాలైనట్లు సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే లింగాపూర్ నుండి 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జుమీ ఆర్. ప్రవీణ్ కుమార్, పైలెట్ ఎం. కిరణ్ సహాయంతో గాయపడిన బాలుడిని ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతనికి అక్కడ చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 16 ఏప్రిల్ 2026 పేజీలు : 8


# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా" అ రైవ్ అలైవ్"



సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మల్ బొప్పారం విద్యార్థులు గ్రామం కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు.

# పంచాయితీల అభివృద్ధి పనుల పై నాలుగు మండలాల సర్పంచ్ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం





ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి రైతు వేదికలో నాలుగు మండలాలకు చెందిన ఎంపీవోల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో జరిగే ఎఫ్ ఎఫ్ సి పనుల పట్ల చర్చించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని డివిజనల్ పంచాయతీ అధికారి లింగయ్య నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కడం దస్తురాబాద్ పెంబి మండల కు చెందిన మండల పరిషత్ అధికారులు చిక్యాల రత్నాకర్ రావు,అనిల్ కుమార్ రమేష్ రెడ్డి శ్రీనివాస్ ల సమక్షంలో 15 ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులుకేంద్ర (ఎఫ్ ఎఫ్ సి ఫండ్స్ ) సక్రమమైన పద్ధతిలో వినియోగించుకొని పూర్తిస్థాయిలో జరిగే పనులను విచారించి పనుల్లో నాణ్యత లోపం లేకుండా అవకతవకలు పనుల ప్రక్కతో వపోకుండా జరిపించేందుకు సర్పంచులు గ్రామ కార్యదర్శులు జాగ్రత్తగా మెలగాలని..

# ఆరైవ్ అలైవ్ కార్య క్రమంలో భాగంగా రైల్వే బ్రిడ్జ్ వద్ద గుంతలను పూడ్చి

## బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించి

## ట్రాఫిక్ నియమాల జాగ్రత్తలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని:

## విద్యార్థులకు సూచించిన సిర్పూర్(టి) ఎస్.ఐ.డి సాగర్:







**ఏప్రిల్ 15, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో ఎస్ఐ డి. సాగర్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం అందులో భాగంగా మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాల లో రోడ్డు భద్రతపై విద్యా ర్థులకు ప్రత్యేక అవగాహ న కార్యక్రమం నిర్వహిం చారు.పాఠశాల హెడ్మాస్టర్ రవీందర్, వార్డెన్ శ్రీనివాస్‌లతో కలిసి రహదారి నిబంధన లపై విద్యార్థు లకు అవగాహన కల్పిస్తూ వివరించి,విశ్లేషించి, క్లుప్త ప్తకరించి అవగాహన కల్పించా రు. ఎస్ఐ,డి. సాగర్ ఈ సందర్భంగా రోడ్డు భద్రత అవగాహ నలో నేర్చుకున్న నియమాలను తల్లిదండ్రులతో పంచుకోవాలని జాగ్రత్తల గురించి వారికి వివరించాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎస్సై డి. సాగర్ విద్యార్థు లతో ప్రతిజ్ఞ వ్రాయించారు ప్రతిజ్ఞ పాత్రలో ముఖ్యంగా విద్యార్థులు,తల్లిదండ్రు లను ఉద్దేశించి ఈ విధం.గా వ్రాసారు.మా ప్రియమై న తల్లిదండ్రుల్లారా మేము బాగున్నాము మీరు కూడా క్షేమంగా ఉండాలని కోరు తూ.. పాఠశాలలో ఎస్ ఐ డి సాగర్ ఆధ్వర్యంలో రోడ్డుభద్రత వారోత్స వాలు నిర్వహించారని తెలిపారు దీనికి సంబంధించి ముఖ్య మైన నియమాలు అదే విధంగా జాగ్రత్తలు ఎస్సై సాగర్ ద్వారా నేర్చుకున్నా ము,మీతో పంచుకోవాలని లేఖరాస్తున్నాం రోడ్డు మీద ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా ఈ క్రింది భద్రత విషయాలు పాటిం చాలని తెలుపుతున్నాం రోడ్డు భద్రత ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి,రోడ్డు భద్రత పాటించండి అని విద్యా ర్థులు తల్లిదండ్రులను సూచిస్తూ అన్నారు. సీట్ బెల్ట్ ధరించాలని, అన్నారు మద్యం సేవించి వాహనా లు నడప వద్దని అన్నారు అతివేగం ప్రాణానికే ప్రమాదమని, పరిమితికి మించి నడపాలని అన్నారు వాహన యజమానులు వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని అన్నారు. రోడ్డు మీద ప్రయాణించే తరుణంలో తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే బండి నడప రాదని అన్నారు. ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించు కోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ ఉపయో గిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదం అని సూచించా రు. రోడ్డు దాటేటప్పుడు జిబ్రా క్రాసింగ్ ఉపయోగిం చాలని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్లను దృష్టిలో ఉంచు కోవాలని అన్నారు. మితి మీరిన వేగంతో వాహనం నడపకూడదని అన్నారు పిల్లలు,వృద్ధులు రోడ్డు దాటేటప్పుడు సహాయం చేయాలని అన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలే మన ప్రాణాన్ని కాపాడతాయని అన్నారు. మన ప్రాణాలే కాకుండామే ఇతరుల ప్రాణాలను కూడా రక్షించా లని కోరారు. మేము మీ బిడ్డలం మీరు ఈ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ ఇతరులను కూడా చెప్పాలని విద్యార్థులు తల్లిదండ్రు లను సూచిస్తూ ప్రతిజ్ఞ పత్రం రాశారు. అదేవిధంగా ఎస్సై డి సాగర్ మండల కేంద్రంలోని వేంపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పై ఉన్న ప్రమాదకర గుంతలను సిబ్బందితో కలిసి మట్టితో పూడ్చారు.ఈ క్రమంలో పాఠశాల,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆదేశాల మేరకు

## సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారురాలు సమ్మక్క కు ఉండ చేసిన

## పెంచికల్పేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజన్న

**ఏప్రిల్ 15, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామనికి చెందిన సమ్మక్క కు40,000 వేల రూపాయ ల సీఎం సహాయ నిధి చెక్కుమంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సము ద్రాల రాజన్న తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ ఆదేశాల మేరకు లబ్ధిదారు రాలైన సమ్మక్కకు సీఎంఆర్ఎఫ్ 40,000 రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. అనంతరం పెంచికలపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సముద్రాల రాజన్న ఈ సందర్భంగా సముద్రాల రాజన్న మాట్లాడుతూ. అనారోగ్యంతో బాధ పడుతూ ఆర్థిక ఇబ్బందు ల్లో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ దండె విఠల్ నియోజకవర్గ ప్రజల సమస్యల పట్ల ఎంతో సానుకూలంగా




స్పందిస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నా రని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ మండల కాంగ్రెస్ నాయకులు భక్తు సంతోష్, జాడి మల్లేష్, జాడి లక్ష్మణ్ దుర్గం సతీష్, జాడి అర్జున్ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంశాపూర్ గ్రామంలో నీటి కొరత నివారణకు చర్యలు



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ మండలం లోని అంశాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో టేకం గంగారం ఆధ్వర్యంలో ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాల కోసం ఎస్సీ కాలనీలో బోరు త్రవ్వింపు కార్యక్రమం నిర్వహించా రు. గ్రామ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ లక్ష్మి, వార్డు సభ్యులు మరియు గ్రామస్తు లు పాల్గొన్నారు. ముఖ్యంగా లింగన్న, రాజేశ్వర్, నాందేవ్, బండి మల్లేష్, శ్రీను తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామస్తులకు తాగునీటి సమస్య తగ్గి ఉపశమనం కలుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాలిసెట్ గురుకులాల

### ప్రవేశ పరిక్షల ఉచిత కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

### కొమురం భీం జిల్లా కలెక్టర్ హరిత

**ఏప్రిల్:15, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో 10 వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాలిసెట్, గురుకులాల ప్రవేశ పరిక్ష కొరకు ఇస్తున్న కోచింగ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం కాగజ్ నగర్ పట్టణంలోని డివిజన్ లో విద్యా వనరుల కేంద్రంలో పాఠశాల విద్యా శాఖ, ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కోచింగ్ కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా విద్యా శాఖ అధికారి లలిత, తో కలిసి కలెక్టర్ హరిత సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యా శాఖ,ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 10 వ తరగతి పూర్తీ చేసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలలో, ప్రభుత్వ గురుకుల కళాశాలలో ప్రవేశాల కొరకు విద్యార్థు లకు ప్రవేశ పరిక్షల కొరకు ఇస్తున్న కోచింగ్ అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి శిక్షణ పొంది పాలిటెక్నిక్, ప్రభుత్వ గురుకులా కళాశాలలో సీటు పొంది తమ భవిస్యత్తును బంగారు భవిష్యత్తుగా మలుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో విద్యాశాఖ అధికారులు, శిక్షకులు,విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని జిల్లా ప్రజ పరిషత్ బాలుర పాఠశాలను జిల్లా విద్యా శాఖ అధికారి లలిత తో కలిసి సందర్శిం చారు. ఈ సందర్భంగా ఈ పాఠశాలలో మాడల్ పాఠశాల ఏర్పా టుకు గల సాధ్య సాద్యాలను అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమ ములో విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో ఏబీవీపీ నిరసన

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు వినూత్నంగా నిరసన చేపట్టారు. స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్ మాట్లాడుతూ తాము దారిద్ర్యరేఖకు దిగువనున్న పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాలకు చెందినవారమని, మెరిట్ ఆధారంగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్నామని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో దాదాపు పదివేల కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, దాంతో సుమారు 22 లక్షల నుండి 25 లక్షల మంది విద్యార్థులు

# విద్యార్థుల ప్రతిభ వెలికి తీసేందుకే వార్షికోత్సవాలు

## విద్యాతోనే విజ్ఞానం విలువలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్

**ఖానాపూర్ ఏప్రిల్ 15( ప్రజా జ్యోతి)** విద్యార్థుల ప్రతిభను చాటేందుకే వార్షికోత్సవాలు దోహదపడతాయని విద్య విజ్ఞానంతో పాటు విలువల్ని పెంపొందిస్తుందని ఖానాపూర్ మండలం అధికార కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికని దయానంద్ ఏడో వార్డ్ కౌన్సిలర్ నిమ్మల రమేష్ లు అన్నారు ప్రస్తుత సమాజంలో మనిషి ఉన్నత స్థానానికి ఎదగాలంటే విద్యాభ్యాసం ప్రధాన అంశంఅని ఆర్థికంగా ,ఆరోగ్యంగా ఉన్నత విలువలు కలిగి జీవించాలంటే మెరుగైన విద్యాభ్యాసం చాలా అవసరమన్నారు బుధవారం ఖానాపూర్ లోని సీఎం రావు ఫంక్షన్ హాల్ లో జరిగిన నిస్సి పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విలువలతో కూడిన విద్యాభ్యాసం అందిస్తున్న నిస్సి పబ్లిక్ స్కూల్ ని అభినందించాలని ,గత 23 ఏళ్లుగా ఇక్కడ చదువుకున్న విద్యార్థులు అనేక ఉన్నత స్థానాల్లో ,వివిధ దేశాల్లో స్థిరపడ్డారని అన్నారు. పాఠశాల వ్యవస్థాపకురాలు విద్యాలత మాట్లాడుతూ విద్యార్థులను




సమాజంలో వచ్చే సవాళ్లను మార్పులను దీటుగా ఎదుర్కొనే విధంగా విద్య బోధించి తయారు చేయడమే తమ విద్యా సంస్థ ప్రధాన లక్ష్యం అని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్, కంటి వైద్య సహాయకులు చిత్రలత రెడ్డిమల్ల, కరస్పాం డెంట్ ఉమాదేవి ,పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్

**బజారత్నూర్ ఏప్రిల్ 15,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, గ్రామ మున్నూరుకాపు సంఘం సలహా సభ్యుడు చాట్ల విలాస్,బాలన్‌పూర్ గ్రామానికి చెందిన ఆదివాసీ నాయకుడు తులసీ రాం బోథ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య చేతుల మీదిగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేసిన వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కోట్లాది మంది ప్రజలతో కలిసి తాను కూడా నిరంతరం పోరాటం చేశానని, అయితే తాను పనిచేసిన పార్టీలో కనీస గుర్తింపు లేదా గౌరవం లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు చులకనగా చూసే పరిస్థితులు ఎదురవ్వడంతో, పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం అయిన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు



తనను ఆకర్షించాయని తెలిపారు. అందుకే ఆ పార్టీకి మద్దతుగా చేరుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మండల కన్వీనర్ జల్కె పాండురంగ్, మాజీ నెట్ క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమన్న, నాయకులు.. విజేందర్, అరే పాండు, రవి సందీప్,బద్దం పోతారెడ్డి, యండి సద్దాం తదితరులు ఉన్నారు.

# 30 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు..

# కామటీ ఉషన్నకు ఘన సన్మానం

**నేరడిగొండ, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామపంచాయతీలో గత మూడు దశాబ్దాలుగా కామటీగా నిరంతర సేవలందించిన జొన్నల ఉషన్నకు గ్రామ పాలకవర్గం ఘనంగా వీడ్కోలు పలికింది. బుధవారం సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి, పంచాయతీ సెక్రటరీ దత్త హరి అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత 30 ఏళ్లుగా గ్రామ అభివృద్ధిలో, పంచాయతీ పనుల్లో ఉషన్న అందించిన సేవలను ఈ సందర్భంగా పాలకవర్గం కొనియాడింది. ప్రస్తుతం వయసు పైబడటంతో, ఆరోగ్య కారణాల దృష్ట్యా విధుల నుండి విరమణ పొందుతానని ఉషన్న స్వచ్ఛందంగా కోరడంతో, ఆయన విన్నపాన్ని మన్నించి ఈ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, “విధి నిర్వహణలో ఉషన్న ఎంతో నిబద్ధతతో పనిచేశారని, ఆయన సేవలు గ్రామానికి ఎంతో



విలువైనవి” అని ప్రశంసించారు. అనంతరం ఉషన్నను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, కారోబార్ రాజు మల్టీ వర్కర్లు పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



**నేరడిగొండ ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి ):** మండలంలోని లఖంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను బుధవారం గ్రామ సర్పంచ్ సెడ్మకి సుజాత గంగాధర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంత్ రావు టెక్నికల్ అసిస్టెంట్ ( టి ఏ ) లత తో కలిసి ఆమె పనుల నాణ్యతను మరియు కూలీల హాజరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని నిరుపేదలకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని, కూలీలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పనుల వద్ద కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. జరుగుతున్న పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులు కూలీలకు సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా పనుల వద్ద కూలీలకు తాగు నీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని చర్చించారు. మస్టర్ రోల్స్ మరియు పని కొలతలను ఎప్పటికప్పుడు పారద ర్శకంగా నమోదు చేయాలని ఏపీవో వసంత్ రావు సిబ్బందిని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## నూతన ఎఫ్‌ఆర్‌ఓ బాధ్యతల స్వీకరణ




**బోథ్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల నూతన ఎఫ్‌ఆర్‌ఓ గా జే కవిత బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు అదిలాబాద్ టాస్క్ ఫోర్స్ డిప్యూటీ రేంజ్ అధికారిణి గా పనిచేసినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవి అభివృద్ధి పరిరక్షణ ధ్యేయంగా పని చేయనున్నట్లు తెలిపారు. అలాగే అడవిని వన్యప్రాణులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదని తెలిపారు.

## విద్యార్థులకు ఘన సన్మానం



**బజార్హత్నూర్ ఏప్రిల్ 15,(ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా బజారా త్నూర్ మండల కేంద్రంలోని కాండ్లి గ్రామానికి చెందినవిద్యార్థులు ఇటీవల గురుకుల ఫలితాలలో ప్రతిభ కనబరిచిన అన్వేష్, రాజేశ్వర్ లకు బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు పి, గంగాధర్ ఘనంగా సాల్వతో సత్కరించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి డి టీచర్ లక్ష్మి, నరసయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణశాఖ మంత్రితో కలిసి అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే

## ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం సురక్షిత సమాజాన్ని నిర్మిద్దాం

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఉట్నూర్ కేంద్రంగా ఆర్టీఏ యూనిట్ ఏర్పాటు చేయాలి



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల కు హాజరైన రవాణాశాఖ మం త్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖా నాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. జిల్లా కేం ద్రంలోని ప్రియదర్శిని గ్రౌండ్ లో చావర అకాడమీ విద్యార్థుల తో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడు తూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వేగం కన్నా ప్రాణం గొప్పదని, వాహనాలు నడిపే వారు నిర్లక్షం చేస్తే కుటుంబాలు రోడ్డున పడతాయి అన్నారు. రవాణా శాఖ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడిపించాలని అన్నారు. ట్రా ఫిక్ నిబంధనలు పాటిద్దాం సురక్షిత సమాజం నిర్మించడంలో భాగస్వాములం అవుదాం అని పిలుపునిచ్చారు. ఉట్నూర్ రెవెన్యూ కేంద్రంలో ఆర్టీఏ యూనిట్ ఆఫీసు మంజూరు చెయ్యాలని మంత్రిని కోరారు. ఉట్నూర్ లో యూనిట్ మంజూరు చేస్తే ఏజెన్సీ లోని సుదూర ప్రాంత ప్రజలకు ఉప యోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్పె షల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి జిల్లా ఎస్పీ జిల్లా ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య, కొత్తపల్లి మహేందర్,లాజర్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా" అ రైవ్ అలైవ్"

**సోన్, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)** సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మల్ బొప్పారం విద్యార్థులు గ్రామం కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్ మాట్లాడుతూ హెల్మెట్‌ను సరిగా ధరించి స్ట్రాప్‌ను బిగించు కోవలని వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించ వద్దని ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు సూచనలను పాటించాలని అతివేగంగా నడపకండని జాగ్రత్తగా డ్రైవ్ చేయండని మద్యం సేవించి వాహనం నడపవద్దు మలుపులు తిరిగేటప్పుడు సూచనలు (ఇండికేటర్స్) ఇవ్వండని మరియు సురక్షిత దూరం పాటించండని దయచేసి ఎప్పుడైనా బైక్ నడిపేటప్పుడు ఈ భద్రత నియమాలను పాటించే అలవాటు చేసుకోండి. గ్రామ ప్రజల భద్రత నాకు చాలా ముఖ్యమైనది. విద్యార్థులు ఈ విషయాలని తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కె. ముత్తన్న వేగం కంటే ప్రాణం మిన్న అని ప్రతిరోజు ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దానికి కారణం రోడ్డు నియమాల పట్ల అవగాహన లేకపోవడం మితిమీరిన వేగంతో ప్రయాణించడం



ప్రతి ఒక్కరు తప్పకుండా హెల్మెట్ ధరించాలని చేయి విరిగితే మళ్లీ ఆపరేషన్ చేసి అతికించవచ్చని అదే తల పగిలితే వ్యక్తి చనిపోతాడు కాబట్టి మన శరీరంలో అన్నింటికంటే ముఖ్యమైనటువంటిది తల ఆతలను తప్పకుండా మనం కాపాడుకోవాలంటే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు. విద్యార్థులందరికీ చేత రహదారి భద్రత ప్రతిజ్ఞను చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీల రమేష్ లింగారెడ్డి సౌజన్య రజనీ దేవి కవిత ఆర్ లక్ష్మణ్ కొండూరు పోతన్న రాజమహేదర్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల గుర్తింపునకు చర్యలు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 15 ,( ప్రజాజ్యోతి )** జిల్లాలో చిత్తడి నేలల (వెట్ల్యాండ్స్) గుర్తింపు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చిత్తడి నేలలను శాస్త్రీయంగా గుర్తించి, వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చిత్తడి నేలల అభివృద్ధి ద్వారా పర్యాటక అవకాశాలు పెరిగి, జిల్లాకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని తెలిపారు. దీంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని పేర్కొన్నారు.చిత్తడి నేలలు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని, జీవ వైవిధ్య



పరిరక్షణకు అవి ఎంతో అవసరమని కలెక్టర్ వివరించారు. నిబంధనలకు అనుగుణంగా చిత్తడి నేలలను గుర్తించి, అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, అటవీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..


# ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ప్రతిభ - జిల్లా కలెక్టర్‌కు అధికారుల అభినందన



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 15 ,( ప్రజాజ్యోతి )** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరచ డంతో, పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి పూల మొక్కలను అందజేశారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ప్రోత్సాహం అందించినందుకు కలెక్టర్‌కు అధికారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమిష్టి కృషి ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ ఫలితాలు అందరి కృషి ఫలితమని, రానున్న రోజుల్లో మరింత కష్టపడి జిల్లాను విద్యారంగంలో ముందు వరుసలో నిలపాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 20లోపు పట్టాదార్ పాస్‌బుక్‌తో మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 15 ,( ప్రజాజ్యోతి ).**రాబోయే ఖరీఫ్ సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతుల సంక్షేమం కోసం మొబైల్ నంబర్ల నవీకరణ ప్రక్రియను రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపట్టిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ప్రస్తుతం గ్రామాల వారీగా రైతుల పట్టాదార్ పాస్‌బుక్‌లను వారి ప్రస్తుత మొబైల్ నంబర్లతో అనుసంధానించే కార్యక్రమం కొనసాగుతున్నదని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ కోసం యాప్ వినియోగం, ప్రభుత్వ రాయితీలు, ఇతర వ్యవ సాయ సేవలు పొందేందుకు ఈ మొబైల్ నంబర్ అనుసంధానం తప్పనిసరి అని స్పష్టం చేశారు ఈ ప్రక్రియలో భాగంగా రైతులందరూ తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులను (ఏఈఓ) సంప్రదించి తమ పట్టాదార్ పాస్‌బుక్ వివరాలు, మొబైల్ నంబర్‌ను ధృవీకరించుకోవాలని కలెక్టర్ సూచించారు. మొబైల్ నంబర్ నమోదు సమయంలో వచ్చే ఓటీపీ ద్వారా ధృవీకరణ పూర్తి చేయబడుతుందని తెలిపారు. గతంలో తప్పుగా నమోదైన మొబైల్ నంబర్లను సవరించుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. అలాగే రైతు రిజిస్ట్రీలో పేరు లేని వారు వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.మొబైల్ నంబర్ల అప్‌డేటింగ్ ప్రక్రియకు ఏప్రిల్ 20, 2026 తుది గడువు కాగా, అందరూ నిర్ణీత సమయంలోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## కుప్టిలో సబ్ స్టేషన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ సీఈ



**నేరడిగొండ, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుప్టి గ్రామంలో నూతనంగా మంజూరైన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. బుధవారం వరంగల్ విద్యుత్ శాఖ సీఈ జే.ఆర్. చవ్వాన్ అధికారుల బృందంతో కలిసి కుప్టిలో సబ్ స్టేషన్ నిర్మించ తలపెట్టిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం సబ్ స్టేషన్‌ను మంజూరు చేసిందని, త్వరితగతిన నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థల పరిశీలన అనంతరం సాంకేతిక అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీ లక్ష్మణ్, ఏఈ నాగేంద్రప్రసాద్, లైన్మెన్ మురళి, కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న , ఉప సర్పంచ్ ఆడేపు రవి, తర్ణం సర్పంచ్ అల్లూరి నీరజ శివారెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ జెడ్పీటీసీ గడ్డం భీమ్ రెడ్డి, డోకూరు భోజన్న మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు జరగాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 15 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో ఇసుక విక్రయాలు పూర్తిగా పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు జరగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణ అవసరాల కోసం ఇసుకను కొనుగోలు చేయాలనుకునే ప్రజలు తప్పనిసరిగా యాప్ ద్వారా రుసుము చెల్లించి మాత్రమే ఇసుకను పొందాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక త్రవ్వకాలు, రవాణా లేదా అనధికార విక్రయాలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇసుక సరఫరా వ్యవస్థలో పారదర్శకతను నెలకొల్పడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా, ఇసుక రవాణా, నిల్వ ప్రక్రియలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఎటువంటి అక్రమ కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి, నియంత్రణ చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఏడి మైన్స్ హరి ప్రసాద్, తహసిల్దార్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయితీల అభివృద్ధి పనుల పై నాలుగు మండలాల సర్పంచ్ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం





**పనులు పక్కదారి పడితే చర్యలు తప్పవు డిఎల్పిఓ లింగయ్య**

**ఖానాపూర్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి రైతు వేదికలో నాలుగు మండలాలకు చెందిన ఎంపీవోల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో జరిగే ఎఫ్ ఎఫ్ సి పనుల పట్ల చర్చించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని డివిజనల్ పంచాయతీ అధికారి లింగయ్య నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కడం దస్తురాబాద్ పెంబి మండల కు చెందిన మండల పరిషత్ అధికారులు చిక్యాల రత్నాకర్ రావు,అనిల్ కుమార్ రమేష్ రెడ్డి శ్రీనివాస్ ల సమక్షంలో 15 ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులుకేంద్ర (ఎఫ్ ఎఫ్ సి ఫండ్స్ ) సక్రమమైన పద్ధతిలో వినియోగించుకొని పూర్తిస్థాయిలో జరిగే పనులను విచారించి పనుల్లో నాణ్యత లోపం లేకుండా అవకతవకలు పనుల ప్రక్కతో వపోకుండా జరిపించేందుకు సర్పంచులు గ్రామ కార్యదర్శులు జాగ్రత్తగా మెలగాలని డిఎల్పిఓ లింగయ్య అన్నారు ఆయా పంచాయతీల్లో ఆమోదంపొందిన పనులను ఆన్లైన్లో క్రోడీకరించి ప్రారంభించాలని కేంద్రం నుంచి విడుదలైన ఈ పనులపై పూర్తిస్థాయి నిఘా ఉంటుందని లింగయ్య సర్పంచులు కార్యదర్శులను అప్రమత్తం చేశారు ఆయా మండలం పంచాయతీ అధికారులు కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వపరంగా జరిగే అభివృద్ధి పనులను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆమోదింప చేసుకోవాలని అనవసర పనులకు నిధులు వినియోగించరాదని ఎప్పటికప్పుడు కార్యదర్శులు తమ కనుసన్నల్లో ఉంచుకోవాలని ఎంపీవోలకు సూచించారు కొత్త సర్పంచులు ఉత్సాహంగా వార్డు సభ్యులను పంచాయతీ కార్యదర్శులను సంప్రదించుకొని పనులు నిర్వహించినట్లయితే భవిష్యత్తులో బిల్లులు త్వరితగతిన రావడానికి అవకాశం ఉంటుందని అవగాహన లేకుండా సర్పంచులు ఆధిపత్య ధోరణిలో అభివృద్ధి పనులు నిబంధనలకు విరుద్ధంగా చేయరాదని తూచా తప్పకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే పనులు నిర్వహించి పంచాయతీల గ్రామ లో వివిధ పనులు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన సర్పంచులు కార్యదర్శులు పాల్గొని పనులు ఆమోదం పొందే విధానాలను అడిగి తెలుసుకున్నారు రానున్న రోజుల్లో జరిగే 15 ఫైనాన్స్ పనులు విధానాలకు అనుగుణంగా చేస్తామని అయితే కార్యదర్శులతో పాటు మండల స్థాయి అధికారుల సహాయ సహకారాలు అందించాలని పలువురు సర్పంచులు సమావేశంలో కోరారు

# హిందూ సమ్మేళన కార్యక్రమం గంజాల్ గ్రామంలో






**సోన్, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)** సోన్ మండలంలోని గంజాల్ గ్రామంలో రమా లక్ష్మీసహితా సత్యనారాయణ స్వామి ప్రాంగణంలో హిందూ సమ్మేళన కమిటీ గంజాల్ జాఫ్రాపూర్ కడ్తాల్ సాకెర ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ విశ్వ ఆత్మానందగిరి స్వామీజీ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన మరియు భరతమాత పూజ కార్యక్రమం చేసి సామూహికంగా వందేమాతర గేయం ఆలపించడం జరిగింది . అదేవిధంగా సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. స్వామీజీ మాట్లాడుతూ హిందువులందరు సంఘటితంగా ఉండాలని ఏకీకృత హిందూ సమాజం కోసం కులభేదాలు తొలగిపోవాలని హిందూ ధర్మం, సంస్కృతి, మరియు సాంప్రదాయాలను బలమైన హిందూ సమాజాన్ని భావితరాలకు అందించాలని కోరారు. ఆర్ యస్ యస్ తెలంగాణ ప్రాంత బౌద్ధిక్ టోలీ సభ్యులు డాక్టర్ వారే దస్తగిరి మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళనాలు జరుగుతున్నాయని చెప్పడం జరిగింది. సమాజంలో పంచ పరివర్తనను అవలంబించాలని కోరడం జరిగింది. (సామాజిక సమరసత కుటుంబ ప్రబోధన్ పర్యావరణ పరిరక్షణ స్వదేశీ జీవనశైలి మరియు పౌర విధులు) అంశాల ద్వారా ఆరోగ్యకరమైన సంస్కారవంతమైన సమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. లవ్ జిహాదులు, అత్యాచారాలు, హిందువులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. తల్లిదండ్రులకు హిందూ ధర్మానికి చెడ్డ పేరు తీసుకువస్తున్నారు. ఈ తీరు మారాలి మన కుటుంబ వ్యవస్థ బలపడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులు కామిండ్ల సాగర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మనీష్, కోశాధికారి సతీష్,కార్యదర్శులు మహేష్, ముఖేష్,నరసింహాచారి, ఆర్ యస్ యస్ ఖండ కార్యవాహ ఆకారపు చిన్నయ్య,జిల్లా శారీరక్ ప్రముఖ్ రాంపూర్ హన్మాండ్లు, ఉప మండల ప్రముఖ్ లు లింగన్న, సాయిలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# 'అరైవ్ అలైవ్' వారోత్సవాల్లో భాగంగా మానవహారం

రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించిన బాసర సీఐ కిరణ్ కుమార్



**బాసర, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' వారోత్సవాలు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయి. చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ డే పురస్కరించుకుని బుధవారం ఉదయం బాసరలోని నాగభూషణ పాఠశాలలో బాసర సీఐ కిరణ్ తన సిబ్బందితో కలిసి విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల సమీపంలోని చౌరస్తా వద్ద పాఠశాల విద్యార్థులచే మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కిరణ్ నాగభూషణ పాఠశాల ప్రిన్సిపల్ జే. బాబూరావుతో కలిసి విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్ గురించి, సిగ్నల్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్, జీబ్రా క్రాసింగ్ వద్ద వాహనాలు ఆగినప్పుడు వైట్ బ్లాక్ లైన్ వద్ద రోడ్డు క్రాస్ చేయడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. టి జంక్షన్, ఎక్స్ రోడ్ వద్ద నియమాలు పాటించాలని సూచించారు. విద్యార్థులే రోడ్డు భద్రతకు బ్రాండ్ అంబాసిడర్లు అని, పిల్లలు చెప్పే మంచి విషయాలను ప్రతి ఒక్కరూ గౌరవంగా స్వీకరిస్తారని అన్నారు. కుటుంబ సభ్యులు వాహనాల్లో ప్రయాణించే సమయంలో హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలు, అతివేగం ప్రమాదాలు వంటి విషయాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ బాబురావు మాట్లాడుతూ.. రోడ్డు భద్రత పై విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, తల్లిదండ్రులకు కూడా ఈ విషయాలపై చైతన్య పరచాలని చెప్పారు.కార్యక్రమం ముగింపులో సీఐ, పాఠశాల ప్రిన్సిపల్ లు విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సుమేర, దీపిక, చారి, సుభాష్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కందుల డబ్బులు రూ. 10 కోట్లు విడుదల

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి వెల్లడి



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** ఇటీవల రైతులు మార్క్ ఫెడ్ కు అమ్ముకున్న కందుల పంట కు సంబంధించిన డబ్బులు వి డుదల అయినట్లు కాంగ్రెస్ పా ర్టీ అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తం గా మార్చి 17 వరకు కందులు కొనుగోలు చేయగా వాటికి సం బంధించిన డబ్బులు రూ. 10 కోట్లు విడుదల అయినట్లు తె లిపారు. ఇప్పటికే ఫిబ్రవరి 27వ తేదీ వరకు రాష్ట్ర ప్రభు త్వం రైతుల నుండి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన 18,194 క్వింటాళ్ల కంది పంట కు సంబంధించిన డబ్బులు రూ. 14.52 కోట్లు రైతుల ఖా తాల్లో జమ చేయాల్సి ఉంది. అయితే రూ. 3.5 కోట్ల డబ్బు లను రాష్ట్ర ప్రభుత్వం విడుద ల చేసిందని, ఇందులో రూ. 2.50 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాలు జమ అయిన సంగ తి తెలిసిందే అన్నారు. తాజా గా ఇప్పుడు మార్చి 17 వరకు కందులు అమ్ముకున్న రైతుల డబ్బులు 10 కోట్లు వారి ఖా తాల్లో జమ కానున్నట్లు వెల్ల డించారు.

**సీసీఐ ఏం చేస్తారు...?**

**ఎంపీ, ఎమ్మెల్యే ప్రజలకు చెప్పాలి**

ఆదిలాబాద్ లో మూతపడిన సిమెంట్ ఫ్యాక్టరీని పునరుద్ధ రిస్తామని ఎన్నికల సమయం లో బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే లు హామీ ఇచ్చారని, ఇప్పుడేమో 50 కోట్ల కు ఫ్యాక్టరీని తుక్కు కింద అమ్మేసారనీ, మరి దీనికి ఎంపీ, ఎమ్మెల్యే లు ప్రజలకు ఏమి సమాధానం చెప్తారనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. 2008లో మూత పడిన సిమెంట్ ఫ్యాక్టరీ ని ఎ లాగైనా పునరుద్ధరిస్తామని బీజేపీ నేతలు ఎన్నికల ప్రచా రంలో వాడుకొని, ఇప్పుడేమో 50 కోట్లకు ఓ కమర్షియల్ సం స్థకు విక్రయించడం సిగ్గుచేటు అన్నారు. అప్పుడేమో ఉద్యో గాలు వస్తాయని ఎంతో ఆశ తో తక్కువ ధరలకే తమ భూ ములను రైతులు విక్రయించా రని, కొన్నాళ్లకే మూతపడ్డ సీ సీ ఐ ఫ్యాక్టరీ తో వారు భూ ములను కోల్పోయారని తెలి పారు. తుక్కు కింద ఫ్యాక్టరీని అమ్మడంతో సీసీఐ పునరుద్ధ రణ ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. పూర్తిగా నేలమ ట్టమైన ఫ్యాక్టరీ అనంతరం ఆ భూములను ఇచ్చిన రైతుల కు అప్పగిస్తారా లేదా ఇతర ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తారా ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఎంపీ , ఎమ్మెల్యే లపై ఉందని ఆయన అన్నారు.

## ఆదిలాబాద్‌కు వచ్చిన మంత్రి పొన్నం కి ఘనస్వాగతం



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకగా చేప ట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం లో భాగం గా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఏరోడ్రోంలో మంత్రికి ఇ న్చార్జి కలెక్టర్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్, అదన పు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పుష్ప గుచ్ఛాలు అందజేసి సాదరంగా ఆహ్వానం పలికారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జడ్పీ సీఈఓ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 15 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా పరిషత్ నూతన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా బాధ్యతలు చేపట్టిన బి. భాగ్యలక్ష్మి బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఇంతకుముందు సిద్దిపేట జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా విధులు నిర్వహించిన భాగ్యలక్ష్మి పదోన్నతిపై నిర్మల్ జిల్లా పరిషత్ సీఈఓగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ద్వారా అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలపై కలెక్టర్ ఆమెకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ శంకర్, అధికారులు నారాయణ, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ నంబర్ అనుసంధానం చేసుకోవాలి



**బోథ్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** రైతులు ఒకే మొబైల్ నెంబర్ ను అనుసంధానం చేసుకోవాలని ఏఈఓ శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నిగిని బాబేర తండా కంటేగాం గ్రామాలలో మొబైల్ నెంబర్ అప్డేషన్ నమోదు చేయడంతో పాటుగా రైతులకు అవగాహనను కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకే నెంబర్ ను కలిగి ఉండడం మూలంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పలు పథకాలకు ఎంతో మేలు గా ఉంటుందని, భవిష్యత్తులో ఎరువుల కొనుగోలు పంటల అమ్మకం సమయంలో సాంకేతిక సమస్య రాకుండా ఉంటుందని తెలిపారు. ఒకవేళ వేరువేరు నంబర్ల ను నమోదు చేసుకున్నట్లయి తే రైతులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు వీలైనంత తొందరగా ఈనెల 20 వరకు మొబైల్ నంబర్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఎంపీడీవో గా రాధా చౌహాన్ బాధ్యతల స్వీకరణ



ఖానాపూర్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ) నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభి వృద్ధి అధికారినిగా రాధా చౌహాన్ బుధ వారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేసిన రమాకాంత్ లక్ష్మణ్ చందా ఎంపీడీవో గా బదిలీ కాగా అక్కడ పనిచేసిన రాధా ఖానాపూర్ కు బదిలీ అయ్యారు రాధా గతంలో ఖానాపూర్ మండల ప్రజాపరిషత్ ఇన్చార్జ్ తో పాటు ఎంపీడీవో అధికారినిగా పని చేసిన అనుభవంతో పాటు ఈ మండలానికి సుపరిచితురాలు గతంలో ఖానాపూర్ మండలంలోనే ఇప్పుడు కొత్తగా అయినా పెంబి మండలం ఉండేది ఆ సమయంలో రాధా ఇక్కడ పనిచేసారు

## అక్రమ మొరం తవ్వితే కఠిన చర్యలు: ఎఫ్ఆర్ఓ గణేష్



-నేరడిగొండ ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి): అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మొరం తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) గణేష్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని తర్ణం గ్రామం లో అక్రమ మొరం తవ్వకాలు జరుగుతున్నాయన్న ముందస్తు సమాచారంతో ఆయన తన సిబ్బందితో కలిసి ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమతి లేకుండా మొరం తవ్వుతున్న వాహనాలను గుర్తించి, వాటి యజమానులకు రూ. 5,000 జరిమానా విధించినట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రకృతి సంపదను కొల్లగొడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా మొరం తవ్వకాలు చేపట్టినా లేదా రవాణా చేసినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## అన్నదాతల కోసం ఆరోగ్య శిబిరం



**బోథ్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో మంగళవారం మన గ్రోమోర్ ఆధ్వర్యంలో అన్న దాతల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లుగా ఏరియా ఆపరేషన్స్ మేనేజర్లు వి.ఎన్. స్వామి శశికాంత్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం తమ సంస్థ కల్పించిన బీమా పథకాలలో భాగంగా స్పెషలిస్ట్ వైద్యులచే పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందించినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంతో గ్రామ రైతులు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరే అవకాశం ఉందని హర్షాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రోమోర్ మేనేజర్ విజయ్ కృష్ణ, అనిల్, సిబ్బంది గణేష్, నవీన్, సర్పంచ్ ఆకుల అనిత ఉప సర్పంచ్ మల్లయ్య గ్రామస్తులు పాల్గొనడం జరిగింది,

## కందుల డబ్బులు విడుదల..

-రైతులకు శుభవార్త

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



**బోథ్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** ఇటీవల రైతులు మార్క్ ఫెడ్‌కు అమ్ముకున్న కందుల పంటకు సంబంధించిన డబ్బులు విడుదల అయినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిది పసుల చంటి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మార్చి 17 వరకు కందులు కొనుగోలు చేయగా వాటికి సంబంధించిన డబ్బులు రూ. 10 కోట్లు విడుదల అయినట్లు తెలిపారు. ఇప్పటికే ఫిబ్రవరి 27వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన 18,194 క్వింటాళ్ల కంది పంటకు సంబంధించిన డబ్బులు రూ. 14.52 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. అయితే రూ. 3.5 కోట్ల డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, ఇందులో రూ. 2.50 కోట్లు ఇప్ప టికే రైతుల ఖాతాలు జమ అయిన సంగతి తెలిసిందే అన్నారు. తాజాగా ఇప్పుడు మార్చి 17 వరకు కందులు అమ్ముకున్న రైతుల డబ్బులు 10 కోట్లు వారి ఖాతాల్లో జమకానున్నట్లు వెల్లడించారు.

## భగవద్గీత అందజేత



**బోథ్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** సోనాల మండలానికి చెందిన మునిగెల శ్రీధర్ జాదవ్ పవన్ లు బుధవారం బోథ్ సీఐ గురు స్వామి,ఎస్సై పురుషోత్తం లకు భగవద్గీత గ్రంథాలను అందించారు. ఈ సందర్భంగా సీఐ ఎస్ఐ లు మాట్లాడుతూ భగవద్గీత జీవిత సత్యమని, బతుకును దిద్దే భరోసా గ్రంథమని పేర్కొన్నారు. నిత్యం భవద్గీతను పఠించడం మూలంగా ఆధ్యాత్మికత అలవాడి ఉత్తమ వ్యక్తులుగా మారే అవకాశం ఉంటుందని తెలిపారు. భగవద్గీత గ్రంథాలను అందించినందుకు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## లక్ష్మణ చాంద నూతన ఎంపీడీవో గా రమాకాంత్



**లక్ష్మణచాంద, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో గా ఖానాపూర్ నుండి బదిలీపై వచ్చిన రమాకాంత్ బుధవారం రోజున లక్ష్మణ చాంద ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో రాథోడ్ రాధ ఖానాపూర్ కు బదిలీపై వెళ్లారు.

# గజదొంగ టేకం తుకారం పై పిడి యాక్ట్

**ఇప్పటివరకు ఇతనిపై 44 కే సులు నమోదు**

**10 సంవత్సరాలుగా దొంగతనం చేస్తున్న నిందితుడు**

**ప్రవర్తన మార్చుకోకుండా మరల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగపై పిడి యాక్ట్ నమోదు**

**చర్లపల్లి జైలుకు తరలింపు ఉట్నూర్ సిఐ మడావి ప్రసాద్**



**ఉట్నూరు , ఎప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** ఉట్నూరు మండలం దంతన్ పల్లి గ్రామానికి చెందిన టేకం తుకారం (40) అనే గజ దొంగ పై పిడి యాక్ట్ నమో దు చేసినట్లు ఉట్నూర్ సిఐ మ డావి ప్రసాద్ తెలిపారు.ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మం చిర్యాల్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పరిధిలో వరుస దొంగ తనాలకు పాల్పడుతున్న గజ దొంగ టేకం తుకారం పై ఉట్నూర్ పోలీసులు పిడి యాక్ట్ నమోదు చేశారు. నిందితుడు గత దాదాపు 10 సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతూ, ఇప్పటి వరకు సుమారు 44 దొంగతనం కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఉట్నూర్ సీఐ మడావి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, టేకంతుకారం దంతనపల్లి ఉట్నూరు మండలానికి చెందిన వ్యక్తి, గత కొన్ని సంవత్సరాలుగా దొంగత నాలకు పాల్పడుతూ ఉన్నా డని తెలిపారు. గతంలో ఇత నిపై 36 కేసులు నమోదు కాగా, అందులో దాదాపు 18 కే సుల్లో కోర్టు ద్వారా నేరం నిరూ పణ పొంది జైలు శిక్షను అను భవించారు. జైలు నుండి విడుదలైన తర్వాత ఈ మధ్యలో అతనిపై ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో ఏడు కేసులు, మం ర్యాల పోలీస్ స్టేషన్ లో ఒక కేసు నమోదు అయినావని తెలిపారు. మొత్తం అతనిపై 44 కేసులు ఉన్నాయని తెలిపారు. గతంలో పలుమార్లు చే సిన దొంగతనాలకు జైలు శిక్ష అనుభవించినా, జైలు నుంచి విడుదలైన తరువాత కూడా తన ప్రవర్తనలో మార్పు లేకుండా మళ్లీ దొంగతనాలకు పా ల్పడుతూ ప్రజల్లో భయాందో ళనలు సృష్టిస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రజల భద్రతను కాపాడడం కోసం ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ నిందితుడిపై మళ్లీ పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగింది. పీడీ యాక్ట్ నమోదైన నిందితున్ని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగింది అని తెలిపారు. నిందితుల అక్రమ కార్యకలాపాలను అరికట్టడమే పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్ మాట్లాడుతూ పునరా వృతంగా నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని, చట్టం పట్ల ఎలాంటి ఉపేక్ష ఉండదని హె చ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# పిల్లల నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**




**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** రహదారి నిబంధనలపై అవ గాహన అనేది చిన్ననాటి నుం చే అలవడాలని, అప్పుడే భవిష్యత్తులో బాధ్యతాయు తమైన పౌరులుగా ఎదుగు తారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొ న్నారు. బుధవారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని చావర పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పా ఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్'ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్ర మాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించి, విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి మాట్లా డుతూ 'మొక్కై వంగనిది మానై వంగునా' అన్న సామెతను గుర్తు చేస్తూ, చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాల పై అవగాహన లేకపోతే భవిష్యత్తులో ప్రమాదాల బారినపడే అవకాశం ఉందన్నారు. ఈ పార్క్ ద్వారా విద్యార్థులు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులపై ప్రత్య క్షంగా అవగాహన పెంచుకోవ చ్చని తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాల నుంచి విద్యా ర్థులు ఇక్కడికి వచ్చి అవగా హన పొందేలా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదే శించారు. రహదారి భద్రతలో నాలుగు అంశాలు ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్ఫోర్స్మెంట్ ఎమర్జెన్సీ కీలకమని మంత్రి వివరించారు. గతంలో ప్ర మాదం జరిగితే సాక్ష్యంగా ఉండాల్సి వస్తుందనే భయంతో ఎవరూ ముందుకు వచ్చేవారు కాదని, కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రహ వీర్' అవార్డు ద్వారా ప్రాణాలు కాపాడిన వారికి 25 వేల నగదు బహుమతితో పాటు సత్కారం అందిస్తున్నట్లు గుర్తు చేశారు. హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, రాంగ్ రూట్లో వెళ్లకపోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని కోరారు. భవిష్యత్తులో పాఠశాల పాఠ్యాం శాల్లో కూడా రహదారి భద్రతను ఒక అంశంగా చేర్చేదిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి వెల్లడించారు. స్థానిక శాసన సభ్యులు పాయల్ శంకర్ మాట్లాడుతూ, రహదారి నిబంధనల పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్ర మాదాల వల్ల ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కో ల్పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతికతతో మని షి దేనినైనా తిరిగి పొందగల డు కానీ, ప్రాణాన్ని మాత్రం తిరిగి తీసుకు రాలేమని, కాబ ట్టి ప్రతి ఒక్కరూ రహదారి ని బంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించా రు. ముఖ్యంగా యువత, విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌ను తూచా తప్పకుండా పాటించాలని కోరారు. కేవలం పోలీసుల జరిమానాలకే భయపడ కుండా, తమ ప్రాణ రక్షణ కోసం నిబంధనలు పాటించాలనే భ్యఆలోచన ప్రజల్లో కల గాలని ఆయన ఆకాంక్షించారు. రహదారి భద్రతపై అవ గాహన కేవలం పట్ట ణాలకే పరిమితం కాకుండా, ప్రతి గ్రామంలోని పాఠశాలలు, పంచాయతీల వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. జాతీయ రహదారులపై మితిమీరిన వేగంతో ప్రయా ణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మబొజ్జు పటేల్ మాట్లాడుతూ, రహదారి నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించి అమూల్యమైన ప్రాణాలను రక్షించుకోవచ్చని అన్నారు. ప్రస్తుతం పెరుగుతు న్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహ నాలు నడపాలని, ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనల ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చిన్న ప్రయా ణమైనా హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లల్లో ఈ అలవాటు పెంపొందించాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ను గౌరవించడం, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవడం అవసరమని తెలిపారు. ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతానికి కేంద్రంగా ఉన్నందు న ఇక్కడ ఆర్టీఓ యూనిట్ కార్యాలయం ఏర్పాటు చేయా లని కోరారు. ఉట్నూర్ బస్టాం డ్ పరిసరాల్లో ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఉట్నూర్ నుండి ఆది లాబాద్‌కు ఉదయం వేళల్లో ఉద్యోగాలు, విద్య కోసం వెళ్లే ప్రజల సౌకర్యార్థం కనీసం రెండు నాన్‌స్టాప్ మినీ బస్సుల ను ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా మాట్లాడు తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్, అతివేగం ప్రమాదకరమని హెచ్చరించా రు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రజలు బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి ప్రమాద రహిత సమాజం నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. రవాణా శాఖ ప్రిన్సి పల్ సెక్రెటరీ వికాస్ రాజ్ మా ట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల ను నివారించడం, ప్రాణనష్టా న్ని తగ్గించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన 'ఎరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. చిన్నతనం నుంచే ట్రాఫిక్‌ని యమాలపై అవగాహన కల్పిం చేందుకు ప్రతి పాఠశాలలో ట్రా ఫిక్ అవేర్నెస్ పార్క్ ఉండాల ని సూచించారు. ద్విచక్ర వాహ నదారులతో పాటు వెనుక కూ ర్చునే వారు కూడా తప్పనిసరి గా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన వారి కి 1.5 లక్షల రూపాయల వర కు ఉచిత వైద్య సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని, దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 ఆసుపత్రులను గుర్తించడం జరిగిందని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్ప కుండా పాటించి ప్రమాద రహి త సమాజ స్థాపనకు సహక రించాలని కలెక్టర్ కోరారు. ఆర్ టి సి ఎండి నాగిరెడ్డి మా ట్లాడుతూ, గత ఏడాది జిల్లా లో 117 మంది రోడ్డు ప్రమా దాల్లో మృతి చెందగా, ఎక్కు వ మంది ద్విచక్ర వాహనదారు లేనని తెలిపారు. హెల్మెట్ విని యోగం తప్పనిసరి అని సూచించారు. తెలంగాణ ఆర్టీసీ సేవలను ప్రశంసిస్తూ, డ్రైవర్ల కు మెరుగైన శిక్షణ కోసం సి మ్యులేటర్లు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధ నలపై అవగాహన పెంపే ప్రాణ రక్షకు మార్గం అని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల అవగాహన అత్యంత కీలకమని తెలిపారు. విద్యా ర్థులకు చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగా హన కల్పించేందుకు 'ఖాకీ కిడ్స్' కార్యక్రమాన్ని ప్రారంభిం చినట్లు తెలిపారు. జిల్లాలో గత వారం రోజుల్లో 14 నుంచి 17 సంవత్సరాల మధ్య వ యస్సు గల సుమారు 400 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ గుర్తించబడినట్లు తెలిపారు. వారి తల్లిదండ్రు లకు కౌన్సెలింగ్ నిర్వహించి, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని హెచ్చరించారు. ఎన్‌ఫోర్స్ మెంట్ కఠినతరం చేయడంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తగ్గుముఖం పట్టినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్రంగా ప్రభావి తమవుతున్నాయని, అందు వల్ల ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ ని బంధనలు కచ్చితంగా పాటిం చి బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు. అ నంతరం రోడ్డు భద్రత నియ మాలపై అవగాహనా కల్పించి న విద్యార్థులను మంత్రి అభి నందించి, మెడల్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ మ ల్లెపూల నర్సయ్య, జిల్లా ఇం చార్జి కలెక్టర్ యువరాజు మ ర్మాట్, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆ ర్డీఓ స్రవంతి, రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషన ర్ పి. రవీందర్ కుమార్, మో టార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కె. హరీంద్ర కుమార్, అధికారులు, ప్ర జాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలిపోయిన పంట పొలాన్ని పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**రైతు అజీస్ పటేల్ కి ఎమ్మెల్యే భరోసా**

**ధైర్యంగా ఉండండి అండగా ఉంటామని ధైర్యం**

**ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్**



**తలమడుగు, ఎప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** తలమడుగు మండలం లోని దేవపూర్ గ్రామానికి చెందిన అజీస్ పటేల్ జొన్న పంట కా లిపోయిన విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుధవారం పంట పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ దేవపూర్ గ్రామానికి చెందిన అజీస్ పటేల్ కు సంబంధించిన 6 ఎకరాల జొన్న పంట పూర్తిగా కాలిపోవడం బాధాకరమని అన్నారు. అధైర్యపడొద్దని ప్రభుత్వం తర పున అండగా ఉంటామని రైతు అజీస్ పటేల్ కు ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ప్రభు త్వం కచ్చితంగా నష్టపరిహా రం అందించాలని డిమాండ్ చేశారు. కేవలం వరి పంటలకే కాకుండా ఆదిలాబాద్ జిల్లా లో పండించే అన్ని పంటలకు రూ. 500 బోనస్ అందిస్తే రైతులకు ఊరట కలుగుతుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ భీమా పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్ర తిభ కనబర్చిన గురుకుల వి ద్యార్థిని

**ఘనంగా సన్మానించిన రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు**



**గుడి హత్నూర్, ఎప్రి ల్ 15 (ప్రజా జ్యోతి)** ప్రతి విద్యార్థికీ ప్రో త్సాహం అనేది ఎం తో బలాన్ని ఇస్తుంద ని అలాగే మరిన్ని విజయాలు సాధించా లనే లక్ష్యాన్ని నిర్దేశి స్తుందని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉ పారపు అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో బోథ్ గురుకుల కళాశాలలో చదివిన గుడిహత్నూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బడుగు రాజేశ్వరి 1000 మార్కులకు గాను 946 మార్కులు సాధించడం తో రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఆమెకు బుధవారం అభినందనలు తెలిపి శాలు వాతో సన్మానించి సర్టిఫికెట్లు భద్ర పరిచే ఫైల్‌ను అంద జేశారు. ఈ సందర్భంగా సత్య రాజ్ మాట్లాడుతూ ప్రయివేటు కళాశాలకు దీటుగా మెరుగైన ఫలితాలు సాధించడం సంతో షకరమని, పట్టుదలతో చదివితే విజయం సొంతం అవుతుందని విద్యార్థులు ఉన్నంతంగా ఎదిగేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రో త్సాహించాలని ఆయన అ న్నారు. భవిష్యత్ లో ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప ప్ర యోజకులు అవ్వాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ స భ్యులు రాహుల్, సునీల్ దుర్గ ప్రసాద్ వార్డు సభ్యులు కృష్ణ పెల్లి రాజు తదితరులు ఉన్నారు.

# రహదారి భద్రత అందరి బాధ్యత

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్
ఆదిలాబాద్‌లో ఘనంగా రహదారి భద్రత అవగాహన కార్యక్రమం
విద్యార్థులతో భారీ మానవహారం బైక్ ర్యాలీని ప్రారంభించిన మంత్రి



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 15, (ప్రజా జ్యోతి)** రహదారి నిబంధనలు పాటిం చడం కేవలం చట్టం కోసం కా దని, అది మన ప్రాణాలకు రక్షణ కవచమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలనా- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అరైవ్ అలైవ్, రహదారి భద్రత అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ట్రాఫిక్ నియ మాలపై సమాజంలో అవగాహనా పెంపొందించడంలో విద్యార్థుల పాత్ర కీలకమని అన్నారు. దేశంలో సహజ మరణాల కంటే, రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోతున్న వారే ఎక్కువగా ఉండటం అత్యంత ఆవేదన కలిగించే అంశమని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం నాలుగు ప్రధాన అంశాలపై దృష్టి సారించిందని మంత్రి వివరించారు. ప్రజల్లో అవగాహన కల్పిం చడం, రహదారుల నిర్మాణం, లోపాల సవరణ, నిబంధనల కఠినంగా అమలు చేయడం, ప్రమాదం జరిగిన వెంటనే వై ద్యం అందించేలా చర్యలు చే పట్టడం జరుగుతుందని తెలి పారు. ముఖ్యంగా 25 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు గల వారు అతివేగం, మద్యం సే వించి వాహనం నడపడం, రాంగ్ రూట్ ప్రయాణం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన హెచ్చరించారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశా రు. స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ యువత వేగాన్ని నియంత్రించుకోవాలని, మద్యంసేవించి వాహనాలు నడపడం ఆత్మహత్యతో సమానమని అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే పోలీసు, రవాణా శాఖల కృషి ఫలిస్తుందని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముం దు స్టేడియం మైదానంలో పాఠశాల విద్యార్థులతో కలిసి మంత్రి హెల్మెట్ - సేవ్ లైవ్స్ ఆకారంలో భారీ మానవహారా న్ని నిర్వహించారు. విద్యార్థు లు రహదారి భద్రతపై నినాదా లు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. అనంతరం యువ తకు లెర్నింగ్ లైసెన్సులను, డ్రైవర్లకు ఉచితంగా కళ్లద్దా లను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన చ లివేంద్రాన్ని ప్రారంభించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని మంత్రి ప్రారంభించడమే కాకుండా స్వయంగా పాల్గొని ఉత్సాహపరిచారు. అనంతరం అంబేద్కర్ చౌక్ రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని వాహనదారులకు హెల్మెట్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప టేల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మల్లెపూల నర్స య్య, జిల్లా ఇంచార్జి కలెక్టర్ యువరాజు మర్మాట్, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పి. రవీందర్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కె. హరీంద్ర కుమార్, అధికారులు, ప్రజాప్రతిని ధులు, తదితరులు పాల్గొన్నారు.

# భోజన విరామ సమయ ధర్నాను విజయవంతం చేయాలి

మంచిర్యాల జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి



**మంచిర్యాల, 15 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** టీజీ-జాక్ రాష్ట్ర కార్యవర్గం తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపా ధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల ఆధ్వర్యంలో ఈ నెల 17న నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి అనుమతి ఇవ్వవలసిందిగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్‌ను జిల్లా ప్రతినిధులు కలిసి వినతి పత్రం సమర్పించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం టీజీజేఏసీ రూపొందించిన కార్యాచరణలో భాగంగా, ఈ నెల 17(శుక్రవారం) న కలెక్టరేట్ ఆవరణలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా జేఏసీ నాయకులు తమ పరిధిలోని మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో ఈనెల 16 న సన్నాహక సమావేశాలు నిర్వహించి, నిరసన కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతినిధులను నియమించుకోవాలని సూచించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు పరస్పరం సమన్వయం చేసుకొని 17న ఉదయం 10:30 గంటల నుంచే నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. అన్ని విభాగాల ఉద్యోగులు ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా జేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రెటరీ జనరల్ వనజా రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జేఏసీ నాయకులు బొడ్డు శ్రావణ్, శ్రీనివాసరావు, దేశ్పాండే, కుమార్, వేణుగోపాల్, రవి, సంజీవ్, గంగాధర్, పొన్న మల్లయ్య, శ్రీపతి, బాబురావు, తిరుపతి, రామ్‌కుమార్, నాగుల గోపాల్, అజయ్, ప్రశాంత్, ప్రభు, పద్మజ, బుచ్చన్న, సత్యేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పంతులుగా మారి పాఠాలు చెప్పిన సబ్ ఇన్స్పెక్టర్




**మంచిర్యాల, 15, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి పరిశీలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా సూచనల మేరకు మంచిర్యాల జిల్లా నీల్వాయి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం డీసీపీ భాస్కర్ ఐపీఎస్ (మంచిర్యాల్), ఏసీపీ వెంకటేశ్వర్ (జైపూర్) నేతృత్వంలో సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ పంతులుగా మారి విద్యార్థులకు రోడ్డు భద్రతపై పాటల రూపంలో బోధించడం విశేషంగా నిలిచింది. డీజే సౌండ్ సిస్టమ్‌తో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించగా, డ్రోన్ కెమెరాల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ ర్యాలీలో సుమారు 200 మంది పాల్గొన్నారు. అనంతరం ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. అలాగే పాఠశాలలో పిపిటి ద్వారా విద్యార్థులకు రోడ్డు భద్రతపై వివరంగా బోధించారు. రోడ్డు నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో వారికి వివరించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నిర్వాహకులు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## ఈ నెల 25న తెలంగాణ జాగృతి నూతన పార్టీగా ఆవిర్భవించబోతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాట్లు వేగవంతం అవుతున్నాయి.

తెలంగాణ జాగృతి రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం



**మంచిర్యాల, 15, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత అధ్యక్షతన ఆవిర్భావ సభకు సంబంధించి జాగృతి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా జాగృతి నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో డా. చంద్రమోహన్ గౌడ్ ఉదారి తదితరులు హాజరై ఆవిర్భావసభ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి భారీ స్థాయిలో జన సమీకరణ చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, పార్టీ పేరు ఇప్పటికే కేంద్ర ఎన్నికల కార్యాలయానికి సమర్పించగా, అదే పేరు కొనసాగుతుందా లేక మార్పులు చోటుచేసుకుంటాయా అన్న విషయంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

### కార్మికులను టర్మినేషన్ చేస్తామంటూ బెదిరింపులు సరైంది కాదు

### సమ్మె పట్ల యాజమాన్యం తీరు మార్చుకోవాలి సీఐటీయు ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా ధర్నా




**మంచిర్యాల, 15,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు సంఘీభావంగా సీఐటీయు ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ ఎదురుగా ప్లకార్డులతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో గత 7 రోజులు గా సుమారు 19 వేల మంది ఆర్టిజన్లు, 14 వందల మంది అన్మెన్, పీస్ట్ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సమ్మెలో ఉంచిన డిమాండ్లు కొత్తవి కాదని, ఎన్నికల సమయంలో పాలకులు ఇచ్చిన హామీలే అవని అన్నారు. గతంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిం చిందని, ట్రాన్స్కో, జెన్కో, ఉత్తర-దక్షిణ డిస్కం కంపెనీలకు చెందిన సుమారు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి దిగాల్సి వచ్చిందని చెప్పారు. గత కొన్ని రోజులుగా సమ్మె ఉధృతంగా కొనసాగుతున్నదని తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను చర్చల ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అయితే ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. సమ్మెను అణచివేసేందుకు కార్మికులను బెదిరించడం, విధుల్లో నుంచి తొలగిస్తామంటూ టర్మినేషన్ ఉత్తర్వులు జారీ చేయడం సరైంది కాదని విమర్శించారు. అలాగే గతంలో ఉన్న కొన్ని రాయితీలకు కోతలు విధించడం అన్యాయమన్నారు. ఈ విధానాలు సమ్మెను పరిష్కరించడంలో ఉపయోగపడవని, పైగా కార్మికులను మరింత ఆందోళనకు గురిచేస్తాయని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్టిజన్, అన్మెన్, పీస్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో కొనసాగుతున్న సమ్మెను ముగించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు సంకె రవి, జిల్లా కమిటీ సభ్యులు గోమాస ప్రకాష్, చిన్నయ్య, నాయకులు వెంకటేష్, అంజి, కిష్టయ్య, అరుణ్ కుమార్, శ్రీనివాస్, విష్ణు, మానేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాఘోష పట్టించుకోరా..? మాకు రావలసిన గ్రాట్యుటీ ఇస్తారా ఇవ్వరా..?

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆవేదన



**మంచిర్యాల, 15, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరేణిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన తర్వాత తమ సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని వృద్ధులైన విశ్రాంత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయంగా రావలసిన గ్రాట్యుటీ మొత్తాన్ని ఇప్పటికీ చెల్లించలేదని, "మాకు రావలసిన డబ్బులు ఇస్తారా.. ఇవ్వరా..?" అంటూ ప్రభుత్వాన్ని, సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. సింగరేణి కాలరీస్‌లో పనిచేసి 2017 జనవరి 1 నుంచి 2018 ఫిబ్రవరి 28 వరకు (14 నెలల కాలంలో) రిటైర్డ్ అయిన కార్మికులకు కేవలం 10 లక్షల గ్రాట్యుటీ మాత్రమే చెల్లించగా, అదే సంస్థలో పనిచేసిన ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు 20 లక్షల గ్రాట్యుటీ చెల్లించడం అన్యాయమని, మాకు కూడా న్యాయం చేయాలని కోరారు. ఒకే సంస్థలో పనిచేసిన ఉద్యోగులకు వేర్వేరు విధంగా గ్రాట్యుటీ చెల్లించడం వివక్షకు నిదర్శనమన్నారు. ఈ విషయంపై కార్మికులు అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ను సంప్రదించగా, కార్మికుల పక్షాన అనుకూలంగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. 30 రోజులలోపు 10 శాతం వడ్డీతో కూడిన తేడా మొత్తాన్ని చెల్లించాలని సింగరేణి యాజమాన్యానికి ఆదేశించినప్పటికీ, ఆ ఆదేశాలను అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శించిందని తెలిపారు. తదుపరి లేబర్ కమిషనర్ సింగరేణి యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో, సంబంధిత జిల్లా కలెక్టర్లకు రెవెన్యూ రికవరీ చేపట్టాలని లేఖలు పంపినట్లు వెల్లడించారు. అయితే 5 నుండి 6 నెలలు గడిచినా ఇప్పటివరకు రికవరీ ప్రక్రియ ప్రారంభం కాలేదని విశ్రాంత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తమ తమ జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణిలో పాల్గొని ఈ అంశంపై మళ్లీ వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. తమకు రావలసిన గ్రాట్యుటీ మొత్తాన్ని సింగరేణి యాజమాన్యం ఆస్తులను జప్తు చేసి అయినా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను వేడుకుంటున్నా మని విశ్రాంత ఉద్యోగులు తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై ఉదయ్ కిరణ్



**జన్నారం,ఏప్రిల్15(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలో పద్మశాలి పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం జన్నారం మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాలు చలివేంద్రాలను ఏర్పాటు. చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్,ఉప సర్పంచ్ అప్పాల జలపతి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సిహెచ్ గంగయ్య, పొనకల్ పట్టణ అధ్యక్షుడు శెట్టిపల్లి కృష్ణ, ఉపాధ్యక్షుడు కందుల రమేష్, గౌరవ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సంబారి అంజన్న ప్రధాన కార్యదర్శి అయ్యోరు శ్రీనివాస్, కోశాధికారి రాజమౌళి, ప్రచార కార్యదర్శి దుస రాము, బాలిన రాము. నడిమెట్ల నరేందర్,పోతు వేణు, శ్రీనివాస్, బుచ్చయ్య, సత్యం, రంజిత్ రమేష్ జూలచ్చన్న, బుచన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతపై ఉపాధి కూలీలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ హరిత

పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ తప్పనిసరి: అధికారులకు ఆదేశాలు

ఉపాధి కూలీలకు అంబలి, ఓఆర్ఎస్ పంపిణీ

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 వరకు బయటకు వెళ్లవద్దు: కలెక్టర్ సూచన

ఎండ గాలుల నుంచి రక్షణకు తలకు రుమాలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లాలో అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు పని ప్రదేశంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత సూచించారు. బుధవారం ఆసిఫాబాద్ మండలం ఎల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని కంచర్‌గూడా గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు అంబలి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కూలీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. తలకు రుమాలు కట్టుకోవడం ద్వారా వేడి గాలుల నుంచి రక్షణ పొందాలని సూచించారు. పని ప్రదేశాల్లో త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉదయం పనులను త్వరగా పూర్తి చేసుకుని ఇంటికి చేరుకోవాలని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయట తిరగకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు


## సైనిక్ స్కూల్ కు ఎంపికైన రాఘవేంద్ర లిటిల్ హాన్స్ విద్యార్థిని



జన్నారం,ఏప్రిల్15(ప్రజాజ్యోతి) రాఘవేంద్ర లిటిల్‌హాన్స్ పాఠశాల లో ఐదవ తరగతి చదువుతున్న కొత్త సంయుక్త అనే విద్యార్థిని 2026-27 విద్యా సంవత్సరానికి గాను తిరుపతి లోని సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్షలో ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర గ్రూప్స్ అధినేత ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి ప్రకటించిన సైనిక్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో కొత్త సంయుక్త ఎంపిక కావడం చాలా సంతోషకరమన్నారు. అదేవిధంగా పాఠశాల స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు చాలా మంది విద్యార్థులు నవోదయ, గురుకుల, సైనిక్ స్కూల్ మాత్రమే కాకుండా ప్రతి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో సీట్లు సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. సైనిక్ స్కూల్ ఎంపికైన విద్యార్థిని సంయుక్త ను,వారి తల్లిదండ్రులని పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, అకాడమిక్ డీన్ శ్రీ హేమలత షిండే, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వి. రాములు బాధ్యతల స్వీకరణ





మంచిర్యాల, 15,ఏప్రిల్ (ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వి. రాములు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని నస్పూర్‌లో ఉన్న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, జిల్లాలో రెవెన్యూ సంబంధిత పనులను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని వి. రాములు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానన్నారు.

# జపాన్, జర్మనీ దేశాల్లో ఉద్యోగాల కోసం యువత ముందుకు రావాలి

**కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరిక**

**విదేశాల్లో విస్తృత అవకాశాలు -- జర్మనీలో 5 లక్షలకు పైగా ఉద్యోగాలు**



మంచిర్యాల, 15,ఏప్రిల్ (ప్రజా జ్యోతి): జపాన్‌తో పాటు జర్మనీ వంటి దేశాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను వినియోగించు కోవడానికి నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో ముందుకు రావాలని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఉద్యోగాల పేరుతో దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల ద్వారానే విదేశీ ఉద్యోగాలకు వెళ్లాలని యువతకు సూచించారు. మంచిర్యాలలోని తన నివాసంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి పలు విషయాలను వివరించారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ, దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా యువతకు విస్తృత అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యంగా జర్మనీలో సుమారు 5 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు."మన యువతకు సరైన నైపుణ్యం, శిక్షణ ఉంటే ప్రపంచ స్థాయిలో పోటీ పడగల సామర్థ్యం ఉంది. అందుకే స్కిల్ డెవలప్మెంట్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఐటీఐలను ఆధునిక స్కిల్ సెంటర్లుగా అభివృద్ధి చేసి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ అందించబోతున్నాం" అని మంత్రి తెలిపారు.జర్మనీలో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన జర్మన్ భాషపై నాలుగు నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడా నికి చర్యలు తీసుకుంటు న్నామని, ఆ భాష బోధించేందుకు విదేశీ నిపుణులను రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నా యని చెప్పారు. విదేశీ భాషలపై పట్టు సాధిస్తే మరిన్ని అవకాశాలు లభిస్తాయన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యువత ఉపాధి కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి యువకుడికి ఉపాధి కల్పించడమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. విదేశీ ఉపాధి కోసం సరైన సమాచారం సేకరించు కోవాలని, ఏ సంస్థ ద్వారా వెళ్తున్నారో ఆ సంస్థకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయో లేదో నిర్ధారించు కోవాలని సూచించారు. మోసాలకు గురైతే వెంటనే అధికారులను సంప్రదించాల ని అన్నారు.ప్రతి సంవత్సరం సుమారు 90 వేల మంది యువతకు విదేశీ వీసాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఇందుకోసం 90 కోట్ల బడ్జెట్ కేటాయించా మని తెలిపారు. మంచి నైపుణ్యం, క్రమశిక్షణ ఉంటే విదేశాల్లో నెలకు రూ.2 లక్షలకు పైగా వేతనాలతో ఉద్యోగాలు పొందడం సాధ్యమని చెప్పారు. మంచిర్యాల జిల్లాలో మంచిర్యాల, మందమర్రి చెన్నూరులలో ఏటీసీ కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా మరిన్ని శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇంకా ఆయన మాట్లాడుతూ, టాంకామ్ ద్వారా విదేశీ ఉద్యోగ అవకాశాలను పారదర్శకంగా కల్పిస్తున్నామని, ప్రైవేటు ఏజెన్సీల మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని యువతకు సూచించారు. తెలంగాణ గిగ్ వర్కర్స్ యాక్ట్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. "మన జిల్లా యువత కూడా అంతర్జాతీయ స్థాయిలో నిలబడాలి. ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించు కోవాలి" అని మంత్రిగడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

# ఎస్ఈసీఎల్‌లో 1,055 ఉద్యోగాలు

**మైనింగ్, ఎలక్ట్రికల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల**




మంచిర్యాల, 15, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్)లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. కోల్ ఇండియా లిమిటెడ్ (కోల్ ఇండియా లిమిటెడ్)కు అనుబంధ సంస్థ అయిన ఎస్ఈసీఎల్, మొత్తం 1,055 పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు వెల్లడించింది.టి అండ్ ఎస్ గ్రేడ్-సి కేటగిరీలో మైనింగ్ సిర్దార్, డిప్యూటీ సర్వేయర్ (మైనింగ్), అసిస్టెంట్ ఫోర్‌మెన్ (ఎలక్ట్రికల్) పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో మైనింగ్ సిర్దార్ 577, డిప్యూటీ సర్వేయర్ 43, అసిస్టెంట్ ఫోర్‌మెన్ 435 పోస్టులు ఉన్నాయి.అన్ని పోస్టులకు బేసిక్ పే రూ.47,330.25గా నిర్ణయించారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ (ఎన్‌సీఎల్), ఈడబ్ల్యూఎస్, యూఆర్ కేటగిరీలకు స్థానాలు కేటాయించారు. ఎస్టీ కోటాలో బ్యాక్‌లాగ్ ఖాళీలు కూడా ఉన్నాయి.అసిస్టెంట్ ఫోర్‌మెన్ (ఎలక్ట్రికల్) పోస్టుల్లో 17 స్థానాలను దివ్యాంగులకు కేటాయించారు.అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలని అధికారులు తెలిపారు. ఎంపికైన వారు ఎస్ఈసీఎల్‌కు చెందిన వివిధ గనుల్లో నియమించ బడతారు.విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం తదితర పూర్తి వివరాల కోసం సంస్థ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.నోటిఫికేషన్‌ను సీపత్ రోడ్‌లోని జనరల్ మేనేజర్ (హెచ్ఆర్/ఎంపీ) కార్యాలయం, బిలస్పూర్ (ఛత్తీస్‌గఢ్)లో విడుదల చేశారు.

# ఆదర్శ గ్రామ యోజన ద్వారా గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 15, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం ద్వారా గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తూ అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనితతో పాటు వివిధ శాఖల అధికారులు, ఎంపిక చేసిన గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన (పి.ఎం.-అజయ్) కింద అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన (పి.ఎం.ఎ.జి.వై.) ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యమని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో చెన్నూర్ మండలం సుందరశాల, దండేపల్లి మండలం ధర్మారావుపేట, హాజీపూర్ మండలం హాజీపూర్, జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రొమ్మిపూర్, కన్నెపల్లి మండలం సాలిగాం, తాండూర్ మండలం చౌటుపల్లి, వేమనపల్లి మండలం బయ్యారం గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆదర్శ గ్రామాల్లో సమాజంలోని అన్ని వర్గాలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటు లో ఉండేలా, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామన్నా రు. అనుసూచిత జాతుల పేదరిక నిర్మూలన, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, ఆదాయ వృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అలాగే ఎస్.సి. ప్రాధాన్య గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదల, సామాజిక-ఆర్థిక సూచికల అభివృద్ధి, విద్యలో ప్రవేశాల పెంపు, విద్యార్థులకు వసతి సదుపాయాల కల్పన వంటి అంశాలను ప్రాధాన్యం గా తీసుకుంటామన్నారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వంచే 100 శాతం నిధులతో అమలు చేయబడుతుందని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం అదనపు నిధులు కేటాయించ వచ్చని వివరించారు. నిధుల్లో కొంత భాగం పరిపాలన, శిక్షణ, అవగాహన, సామాజిక ఆడిట్, మూల్యాంకనం వంటి కార్యక్రమాలకు వినియోగిస్తారని తెలిపారు. గ్రామ స్థాయి కమిటీ ఏర్పాటు నుంచి గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ వరకు ప్రతి దశను జాగ్రత్తగా అమలు చేయాలని సూచించారు. గ్రామ సభ ఆమోదంతో అభివృద్ధి పనులు చేపట్టి, లోటుపాట్లను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమన్వయం తో ఈ పథకం అమలు అవుతుందని, తీరని అవసరాలను 'గ్యాప్ ఫిల్లింగ్' నిధుల ద్వారా పరిష్కరిస్తా మన్నారు. ఎంపిక గ్రామాలు కనీసం 500 జనాభా, 40 శాతం కంటే ఎక్కువ షెడ్యూల్డ్ కులాల జనాభా కలిగి ఉండాలని వివరించారు. గ్రామ స్థాయిలో అవసరాల అంచనా, గృహ సర్వేలు, మౌలిక సదుపాయాల లోటుపాట్ల గుర్తింపు, కుటుంబ అవసరాల విశ్లేషణ ఆధారంగా ప్రణాళిక రూపొందించి, గ్రామ సభ ఆమోదం అనంతరం జిల్లా స్థాయి కమిటీకి పంపిస్తారని తెలిపారు. పథకం అమలులో గ్రామ, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ కమిటీ, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కమిటీ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపిక గ్రామాల సర్పంచ్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సమక్షంలో.. మైలారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ గూటికి



**మంచిర్యాల, 15,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ సుమలత, గురునాథం ప్రేమ్ సాగర్ గౌడ్, ఉప సర్పంచ్ కొమ్ము హరీష్ తో పాటు వార్డు సభ్యులు సంధనవేణి లక్ష్మి రాములు, జంబి విజయ్, బర్ల ప్రేమ్ కుమార్, నాయిని మల్లేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో వారిని హైదరాబాద్‌కు తీసుకెళ్లి ఎమ్మెల్యేను కలిపించారు. హైదరాబాద్‌లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని అధికారికంగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. కొత్తగా చేరుతున్న నాయకులు పార్టీ బలోపేతానికి తోడ్పడటంతో పాటు మైలారం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఆకట్టుకోవడంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు నాయకులు వెల్లడించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు బొమ్మెన హరీష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ముందుంటుందని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న, జడ భీరయ్య, కొమ్ము తిరుపతి, బత్తిన బాలకృష్ణ, వేల్పుల రాకేష్, సంధనవేణి కిరణ్, జంపం గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెరిసిన 'గురుకుల' మాణిక్యం: త్రినీతకు జేఏసీ సత్కారం



**దండేపల్లి , ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి ):** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అక్కల సాయి త్రినీతను లక్సెట్టిపేట నియోజకవర్గ సాధన జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. గూడెం గ్రామానికి చెందిన అక్కల రాజయ్య కుమార్తె అయిన త్రినీత, లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యనభ్యసిస్తోంది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆమె 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. పేదరికంలోనూ మొక్కవోని దీక్షతో చదివి అద్భుత ఫలితాన్ని సాధించిన త్రినీతను నియోజకవర్గ సాధన జేఏసీ కన్వీనర్ చుంచు రాజకిరణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో శ్రమిస్తే అసాధ్యమైనది ఏదీ లేదని, సాయి త్రినీత విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కానగంటి మధు, మాజీ ఎంపీటీసీ తోట మోహన్, వల్లంబట్ల శ్రీనివాస్, బిళ్ళకూరి రమేష్, చుంచు గిరిధర్, గొల్ల రాయమల్లు, అంకతి గంగాధర్, చెలిగంటి మల్లేష్‌తో పాటు గూడెం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థినిని ఆశీర్వదించారు.

## నూతన అదనపు కలెక్టర్ వడల రాములను మర్యాదపూర్వకంగా కలిసిన జేఏసీ నేతలు



**మంచిర్యాల, 15, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ జేఏసీ మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు బుధవారం సాయంత్రం జిల్లాకు నూతనంగా విచ్చేసిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వడల రాములను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పరస్పర పరిచయాలు చేసుకుని, జిల్లా అభివృద్ధి, ఉద్యోగుల సమస్యలు, పరిపాలనలో సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులు బొడ్డు శ్రావణ్ కుమార్, శ్రీనివాస రావు, దేశ్పాండే, వేణుగోపాల్, గంగాధర్, రవి, సంజీవ్, పొన్నా మల్లయ్య, శ్రీపతి బాబురావు, రామ్ కుమార్, తిరుపతి, నాగుల గోపాల్, అజయ్, ప్రశాంత్, సంజీవ్, పద్మజ, ప్రభు తదితరులు హాజరయ్యారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వడల రాములను జేఏసీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని కోరారు.

# ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలపై అవగాహన కలిగి వుండాలి

## జిల్లా కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్ ఏప్రిల్ :15 ప్రజా జ్యోతి** ప్రతి పౌరుడు రహదారి నిబంధనల పై అవగాహన కలిగి వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ లో జిల్లా విద్యా శాఖ ఆద్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులతో రహదారి నిబందల పై నిర్వహించిన అవగాహనా సదస్సు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి లలిత, జిల్లా రవాణా శాఖ అధికారి రాంచందర్ తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి నిబంధనల పట్ల అవగాహన కలిగి వుండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తమ తల్లి దండ్రులకు రహదారి నిబంధనల పై వివరించాలన్నారు. తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టులు, ధరించి ప్రయాణం చేయాలని చెప్పాలన్నారు. విద్యార్థులు పాఠశాల ప్రదేశంలోని రహదారి దాటే సమయంలో ట్రాఫిక్ నిబందనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి పాఠశాలలో రహదారి నిబందనల పై సైన్ బోర్డు వుండేలా చర్యలు తీసుకోవాలని రోడ్డు పై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని ప్రేరేపించడం గాని చేయకూడదన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపకూడదన్నారు. వాహనాలను వేగంగా నడప కూడదని విద్యార్థులు తమ తల్లి దండ్రులకు వివరించలన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడప కూడదని వివరించారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గుర్రై తల్లి దండ్రులకు కడుపు కోత మిగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రహదారి నిబందనల పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో అసిఫాబాద్ ఏం ఈ ఓ సుబాష్ రవాణా శాఖ విద్యా శాఖ, అధికారులు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు కేంద్ర చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు

### ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పానికి సంపూర్ణ మద్దతు..

### మంచిర్యాల జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో "నారీ శక్తి వందన్ ర్యాలీ"







**మంచిర్యాల, 15, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును నేడు ప్రవేశపెడు తున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ మంచిర్యాల జిల్లాలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా ర్యాలీని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సీఎంఆర్ నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు "నారీ శక్తి వందన్ ర్యాలీ"ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలకు రిజర్వేషన్ ఇవ్వకుండా అడ్డుపడు తున్నది కాంగ్రెస్ పార్టీనేనని విమర్శించారు. అనవసర మైన సాకులతో బిల్లును అడ్డుకుంటూ మహిళలను అగౌరవపరిచిన నాయకులు కాంగ్రెస్‌కు చెందిన వారేనని ఆరోపించారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ నాయ కత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించ బడుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారత దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా తరఫున మరియు మహిళా మోర్చా తరఫున ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు జోగుల శ్రీదేవి, కార్పొరేటర్ బొట్ల అనిత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనగందుల కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకటకృష్ణ, జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్, పచ్చ స్వప్నరాణి, నల్లుల సంగీత, స్వాతి, పాకాల శ్రీలత, కార్పొరేటర్ అభ్యర్థులు కాదాసు అనూష, కోయడ పద్మ, జిట్టావేణి రేణుక, భైరం లక్ష్మి, బొంగోని శిరీష, దాసరి పద్మ, తుమ్మేటి సరిత, కౌన్సిలర్‌గా పోటీ చేసిన తోట పద్మ, మేధరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుపెల్లిలో ఉపాధి హామీ పనులపై సర్పంచ్ ప్రత్యేక పరిశీలన



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** అసిఫాబాద్ మండలంలోని అప్పుపెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) పనులను గ్రామ సర్పంచ్ బసవయ్య, వాసుదేవన్న బుధవారం ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కార్మికుల హాజరు, పనుల పురోగతి, అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పనులు జరుగుతున్నాయా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పనుల్లో మరింత పారదర్శకత పాటించాలని ఫీల్డ్ అసిస్టెంట్ (ఎఫ్ఏ)కు సూచించారు. కార్మికులకు సమయానికి వేతనాలు అందుతున్నాయా అనే విషయంపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో పనుల అమలు మరింత సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రవేశ పరీక్షల ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-- జిల్లా కలెక్టర్ హరిత





**ఆసిఫాబాద్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లాలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాలిసెట్, గురుకుల ప్రవేశ పరీక్షల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని డివిజన్‌లో ఉన్న విద్యా వనరుల కేంద్రంలో పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోచింగ్ కేంద్రాన్ని కలెక్టర్ హరిత, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జిల్లా విద్యాశాఖ అధికారి లలితతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలలు, ప్రభుత్వ గురుకుల కళాశాలల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు పట్టుదలతో శిక్షణ పొందుతూ మంచి ర్యాంకులు సాధించి, తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మలచుకోవాలని సూచించారు. తదుపరి కలెక్టర్ హరిత పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలుర పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి లలితతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలను మోడల్ పాఠశాలగా అభివృద్ధి చేసే అవకాశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, త్వరగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మందమర్రి అభివృద్ధిపై సమీక్ష: మౌలిక వసతులు, ఉపాధిపై మంత్రి దృష్టి.

**నీటి సరఫరా, శుభ్రతపై ప్రత్యేక చర్యలు -- యువతకు విదేశీ ఉపాధి అవకాశాలపై అవగాహన.**



**మందమర్రి, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి ):** మందమర్రి మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. బుధవారం మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులతో అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి” అని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అంతరాయం లేకుండా తాగునీటి సరఫరా జరగాలని స్పష్టం చేశారు. ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని మంత్రి సందర్శించి శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. టాంకామ్ ద్వారా విదేశాల్లో, ముఖ్యంగా జర్మనీలో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు. ప్రైవేటు ఏజెన్సీల మోసాలకు గురికాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న అవకాశాలను మాత్రమే నమ్మాలని ఆయన సూచించారు. నాలుగు నెలల్లో జర్మన్ భాష శిక్షణ అందించి విదేశీ ఉపాధికి సిద్ధం చేస్తున్నాం,అని తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. మందమర్రి ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాల పెంపుపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గత 50 సంవత్సరాల నుండి సాగుచేస్తు, కుటుంబాలను పోషించు కుంటున్న భూముల్లో పత్తి కట్టే పీకకుండా రైతులను అడ్డుకుం టున్న ఫారెస్ట్ అధికారులు

**కొత్త భూముల జోలికి వెళ్లడం లేదు.పాత భూములను అడ్డు కుంటు:**

**కేసులు పెడతామని బెదిరిస్తున్నారు.తహసి ల్దార్, కలెక్టర్ లకు వినతి పత్రలు సమర్పించాం:**

**ఎమ్మెల్సీ దండేవిటల్, ఎమ్మెల్యే హరీష్ బాబు, జిల్లా కలెక్టర్ హరిత స్పందించి:**

**వ్యవసాయ పనులు సాగే విధంగా చర్యలు చేపట్టాలి లేనియెడల నిరాహార దీక్షలు చేపట్టి ప్రాణాలు అర్పిస్తాం:**

**పోడు రైతులతో కలిసి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ మాదిగ డిమాండ్:**



**ఏప్రిల్ 15, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని రుద్రారం ఆరెగూడ గ్రామాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన వ్యవ సాయ సాగు రైతులం చీలపల్లి గ్రామ శివారులో మాకు పోడు వ్యవసాయ భూములు ఉన్నాయి అట్టి భూములను గత 50 సంవత్సరాలు తాతలు తండ్రుల నుండి సాగు చేసుకుంటూ కుటుంబా లను పోషించుకుంటున్న బ్రతుకుతున్నమని పోడు వ్యవసాయ రైతులు అన్నారు. ఇట్టి భూముల లో పత్తి కట్టే పీకే పనుల నిమిత్తం వెళ్లినా రుణంలో మా రైతులను సిర్పూర్ (టి) ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిబ్బందితో కలసి వచ్చి పనులు చేసుకుంటున్నా రైతులను అడ్డగించి రైతు లను పత్తి కట్టే పీకకుండా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త భూముల జోలికి వెళ్లడం లేదు. పాత భూములు దున్నుకుంటూ న్న మమ్మల్ని అడ్డుకుంటూ భయభ్రాంతుల కు గురి చేస్తూ కేసులు నమోదు చేస్తున్నామని ఫారెస్ట్ అధికారులు బెదిరిస్తున్నారని రైతులు అన్నారు. ఇట్టి విషయంపై గత కొన్ని రోజుల ముందు తాసిల్దార్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించా మని అన్నారు. అయినా ఫారెస్ట్ అధికారులు మా భూమి లోకి వచ్చి అడ్డుకుంటు న్నారని నిరసిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూము లపై ఆధారపడి గత 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించు కుంటున్నామని, మా భూములు లాక్కుంటే మా పరిస్థితి, ఏమవుతుందని ఎలా బ్రతకాలని ఉపాధి కరవై జీవితం భారమై కుటుంబాలను పోషించు కోవడానికి ఇబ్బందులు పడవలసి వస్తుందని జిల్లా అధికారులను ప్రజా ప్రతి నిధులను వేడుకుం టున్నారు. మాకు ఈ భూములు తప్ప వేరే మార్గం లేదని రైతులు అన్నారు. ఫారెస్ట్ అధికారులు మా భూములపై వచ్చి కందికట్టె పీకకుండా అనుకుంటున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్, సిర్పూర్(టి)ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తక్షణమే స్పందించి మాకు వ్యవసాయ పనులు సాగే విధంగా చర్యలు చేపట్టి మా కుటుంబాలను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తంచేశారు. లేనియెడల సంబంధిత శాఖ కార్యాల యాల ముందు నిరసన నిరాహార దీక్షలు చేపట్టి ప్రాణాలు అర్పించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని పోడు వ్యవసాయ భూములు సాగు చేసుకుంటున్నా రైతులతో కలిసి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి సుదర్శన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజా ప్రతి నిధులు జోక్యం చేసుకొని తక్షణమే న్యాయం చేయా లని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ నాయ కత్వంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పోడు వ్యవసాయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బండకస గ్రామంలో ఆరోగ్య అవగాహన శిబిరం 36 మందికి వైద్య పరీక్షలు



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 15: ప్రజా జ్యోతి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఫేజ్ 2 కార్యక్రమంలో భాగంగా సవాతి గ్రామపంచాయతీ పరిధిలోని బండకస గ్రామంలో వైద్య అవగాహన శిబిరం (సెషన్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. బీపీ, షుగర్, టిబి, క్యాన్సర్ వంటి వ్యాధుల లక్షణాలు, ముందస్తు జాగ్రత్తలపై వివరించి, ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్య సిబ్బంది సూచించారు. అలాగే 14--15 ఏళ్ల బాలికలు తప్పనిసరిగా హెచ్పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలని, ఇది ఉచితంగా అందుబాటులో ఉందని తెలిపారు. ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో మొత్తం 36 మందికి పరీక్షలు నిర్వహించగా, ముగ్గురికి బీపీ, నలుగురికి షుగర్ ఉన్నట్లు గుర్తించి వారికి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, డాక్టర్ రియాజ్, ఏఎన్ఎం గోదావరి, ఆశా కార్యకర్త ఇశ్రుబాయి, మాజీ సర్పంచ్ కె. దేవరావు తదితరులు పాల్గొన్నారు

## కాగజ్నగర్ ఫ్లైఓవర్ కింద అక్రమ టెలాల తొలగింపులో అసమానత

ఓ పక్క టేలాలు మాత్రమే తొలగించి మరోపక్క వదిలి వేయడంపై

అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు:



**ఏప్రిల్ 15, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని కాగజ్ నగర్ మండలం పట్టణంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మున్సిపల్ అధికారులు చేపట్టిన అక్రమ టెలాల తొలగింపు చర్యలు వివాదాస్పదంగా మారాయి. ఫ్లైఓవర్ కింద ఒక పక్కన ఉన్న టెలాల ను మాత్రమే తొలగించి, మరో పక్కన ఉన్న అక్రమ టెలాలను అలాగే వదిలి వేయడం పై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ లో సమానత్వం పాటించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఎంపిక చేసి చర్యలు తీసుకోవడం సరైంది కాదని పట్టణ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం. ఒక పక్కన మాత్రమే తొలగించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు అలాగే కొనసాగుతున్నా యని తెలిపారు. అక్రమ టెలాల తొలగింపులో వివక్ష చూపకుండా, ఫ్లైఓవర్ కింద ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలను, అదే విధంగా పెద్ద పెద్ద వెహికల్ పార్కింగ్‌లు పూర్తిగా తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమగ్ర చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.